



# దిన పత్రిక తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 353 శుక్రవారం 20-12-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## కొడంగల్‌లో మెడికల్ కాలేజీ..

**వచ్చే ఏడాది నుంచి అడ్మిషన్లు ప్రారంభం**

**ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి**

**హైదరాబాద్,డిసెంబర్ 19:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని.. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి కొడంగల్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభిస్తామని చెప్పారు. మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు కూడా ప్రారంభిస్తున్నామని వివరించారు. ఆరోగ్య రంగానికి సంబంధించి శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ ఏడాది 8 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించామని మంత్రి దామోదర గుర్తు చేశారు. ఒక్కో కాలేజీలో 50 సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. అన్ని కాలేజీల్లో ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా ఫాకల్టీని నియమించామని స్పష్టం చేశారు. కొత్తగా ఏర్పాటు చేసే మెడికల్ కాలేజీతో తెలంగాణలో ప్రభుత్వ వైద్య కళాశాలల సంఖ్య 35కు చేరుకోనుంది. కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 50 ఎంబీబీఎస్ సీట్లతో పాటు 60 బీఎస్సీ నర్సింగ్, 50 ఫిజియోథెరపీ, 30 పారామెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. మెడికల్ కాలేజీ , నర్సింగ్ కాలేజీ, ఫిజియోథెరపీ కళాశాలలతో పాటు 220 పడకల టీచింగ్ హాస్పటల్ నిర్మాణం కోసం రూ.224.50 కోట్లు మంజూరు చేస్తూ.. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. వైద్య కళాశాల భవనాలను రూ.124.5 కోట్లతో నిర్మిస్తారు. నర్సింగ్ కాలేజీ భవనాలను రూ.46 కోట్లతో, ఫిజియోథెరపీ కళాశాల భవనాలను రూ.27 కోట్లతో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్నారు. కొడంగల్ నియోజకవర్గంలో 220 పడకల ఆసుపత్రిని రూ.27 కోట్లతో టీఎస్ఎం ఎస్ఐడీసీ నిర్మిస్తుంది. విద్యార్థుల కోసం పూర్తిస్థాయిలో హాస్టళ్లను కూడా నిర్మిస్తారు. కొత్త కళాశాలల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఎంఈ, ఇతర విభాగాధిపతులను వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశించింది. ప్రతి ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని సర్కారు నిర్ణయించిన.. నేపథ్యంలో కొడంగల్‌లో నాలుగు కళాశాలలు ఏర్పాటు కానున్నాయి. రాష్ట్రంలోని అన్ని హాస్పిటల్స్‌లో కలిపి 2500 కు పైగా డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఉన్నాయని.. ఈ యంత్రాల మెయింటనన్స్, రిపేర్లకు స్పెషల్ సెల్స్ ఏర్పాటు చేశామని మంత్రి దామెదర రాజనర్సింహ వెల్లడించారు. అవసరాన్ని బట్టి అవసరమైన చోట ఎంఆర్ఐ స్కానింగ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. యంత్రాలు నడిపేందుకు అవసరమైన హెచ్‌ఆర్‌ను రిక్రూట్ చేస్తామన్నారు.

# ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

**అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని వెల్లడి**

**అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన**



**హైదరాబాద్,డిసెంబర్19:** ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. అర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

# పార్లమెంటు ఆవరణలో బాహాబాహీ!

**- చరిత్రలో ఎన్నడూ చూడని దృశ్యం - మలుపు తిరిగిన అంబేడ్కర్‌పై షా వ్యాఖ్యల వివాదం**

**- ఇండియా, ఎన్‌డీఏ ఎంపీల పోటాపోటీ నిరసనలు - మకరద్వారం వద్ద తోపులాట - మా ఎంపీలకు గాయాలయ్యాయి**

**- హత్యాయత్నం జరిగింది: బీజేపీ - బీజేపీ వాళ్లే అడ్డుకొని నన్ను, ఖర్గేను తోసివేశారు: రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** భారతదేశ పార్లమెంటు చరిత్రలోనే ఎన్నడూ కనీవినీ ఎరుగని దృశ్యం గురువారం ఆవిష్కృతమైంది. అధికార, విపక్షాల మధ్య ఇప్పటివరకూ జరుగుతున్న మాటల యుద్ధం గురువారం భౌతిక దాడులకు దారితీసింది. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా అవమానించారని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు ఒకవైపు.. కాంగ్రెస్ పార్టీ అమిత్ షా మాటల్ని వక్రీకరించటమే కాక వారి హయాంలో అంబేద్కర్‌ను అవమానించారని పేర్కొంటూ అధికార పక్ష సభ్యులు మరోవైపు.. పార్లమెంట్ ప్రాంగణంలో పోటాపోటీగా నిరసనలు చేపట్టారు. ఆ నిరసనలు తోపులాటకు దారితీసి ఉద్రిక్తత ఏర్పడింది. బీజేపీకి చెందిన ఇద్దరు ఎంపీలు గాయపడి ఆస్పత్రి పాలు కాగా, ఆ పార్టీకే చెందిన ఓ మహిళా ఎంపీ తన పట్ల రాహుల్‌గాంధీ అనుచితంగా వ్యవహరించారని ఆరోపించారు. రాహుల్ గాంధీ తోసేయడం వల్లే తమ ఎంపీలు గాయపడ్డారని బీజేపీ ఆరోపించగా.. తొలుత వాళ్లే తనను నెట్టివేశారని, తమ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కూడా తోసివేస్తే ఆయన మోకాలికి గాయమైందని రాహుల్ గాంధీ అన్నారు. తమ సభ్యులపై హత్యాయత్నం జరిగిందని బీజేపీ ఎంపీలు అనురాగ్ ఠాకూర్, బాన్సురీ స్వరాజ్ రాహుల్‌గాం?ధీపై పార్లమెంట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. 84 ఏళ్ల ఖర్గే పట్ల బీజేపీ ఎంపీలు అనుచితంగా ప్రవర్తించారంటూ కాంగ్రెస్ ఎంపీలు దిగ్విజయ్ సింగ్, ముకుల్ వాస్నిక్ తదితరులు అదే స్టేషన్‌లో ఫిర్యాదు చేశా రు. రెండు పార్టీల నేతలు పరస్పరం నిందించుకుంటూ, జరిగిన ఘటనపై దర్యాప్తు జరిపించాలంటూ ఉభయ సభల అధ్యక్షులకు లేఖలు రాశాయి. ఇరు వర్గాలూ తమ కథనాల ను సమర్థించుకుంటూ వీడియోలు విడుదల చేశాయి. ఈ మొత్తం ఉదంతం ఉభయ సభలను కుదిపివేయడంతో గందరగోళం, నినాదాల మధ్య ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించకుండా శుక్రవారానికి వాయిదా పడ్డాయి.

**మకరద్వారం వద్ద ఉద్రిక్తత**

గురువారం ఉదయం పార్లమెంటు కార్యకలాపాలు ప్రారంభం కావటానికి ముందే ఎన్‌డీఏ, ఇండియా ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసనకు దిగారు. అమిత్ షా వ్యా ఖ్యలను వ్యతిరేకిస్తూ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, సుప్రియా సూలేతో పాటు కాంగ్రెస్, డీఎంకే, ఆర్జేడీ, ఎస్పీ, ఎన్సీపీ (శరద్‌పవార్), వామపక్షాలు తదితర పార్టీల సభ్యులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంబేడ్కర్‌కు సంకేతంగా పలువురు ఎంపీలు నీలి రంగు టీషర్టులు ధరించారు.

# ‘బలగం’ మొగిలయ్య కన్నుమూత

**- అనారోగ్యంతో చికిత్స పొందుతూ కన్నుమూత**

**- నీ పాటకు చెమర్చని కళ్ళు లేవు - నీ పాట తెలంగాణ బలగాన్ని మళ్లీ చాటింది : కేటీఆర్**





**హైదరాబాద్,డిసెంబర్ 19:** జానపద కళాకారుడు, ‘బలగం’ మూవీ ఫేమ్ మొగిలయ్య తుది శ్వాస విడిచారు. ఆయన వయసు 67 సంవత్సరాలు. వరంగల్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం తెల్లవారుజామున కన్ను మూసినట్టుగా తెలుస్తోంది. దీంతో పలువురు ప్రముఖులు, మూవీ లవర్స్ ఆయనకు సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. మొగిలయ్య స్వగ్రామం వరంగల్ జిల్లాలోని, నర్సంపేట నియోజకవర్గంలో ఉన్న దుగ్గొండి. మొగులయ్య తన భార్య కొమరమ్మతో కలిసి బుర్రకథలు చెప్పుకుంటూ జీవితాన్ని గడుపుతున్నారు. ఈ దంపతులకు పూర్వీకుల నుంచి సాంప్రదాయంగా అబ్బిన ఈ బుర్రకథ కళను ప్రేక్షకుల ముందు ప్రదర్శించడమే జీవనాధారం. మొగిలయ్య, కొమరమ్మ దంపతులు ఇప్పటిదాకా వరంగల్, కరీంనగర్, సిరిసిల్ల, గోదావరిఖని, మంచిర్యాల వంటి జిల్లాలో బుర్ర కథలు చెప్పారు. దానిపై వచ్చిన ఆదాయం తోనే ఇన్నాళ్లు కుటుంబాన్ని నెట్టుకొచ్చారు. అయితే ఈ దంపతులు ‘బలగం’ సినిమాలో అవకాశం రాగా, క్లైమాక్స్ లో పాడిన పాట అందరినీ ఎమోషనల్ చేసింది.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, కుటుంబ విలువలను ‘బలగం’ సినిమాలో డైరెక్టర్ వేణు యెల్దండి కండ్లకు కట్టినట్టు చూపించిన విషయం తెలిసిందే. అయితే ఆ సినిమాలో మెయిన్ హైలెట్ ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య పాడిన క్లైమాక్స్ పాట. సినిమా మొత్తం ఒక ఎత్తు అయితే, మొగిలయ్య పాడిన ఆ పాట మరో ఎత్తు. ప్రేక్షకులకు సినిమా అంతగా కనెక్ట్ కావడానికి ఈ పాటే కారణం. ఈ పాటతో మొదలయ్యకు ఒక్కసారిగా మంచి గుర్తింపు లభించింది. దీంతో మొగులయ్య దంపతులు సినీ లోకానికి పరిచయం అయ్యారు. ఇక తాజాగా మొగిలయ్య ఇక లేరనే విషయం తెలిసిన ‘బలగం’ సినిమా డైరెక్టర్ వేణు యెల్దండితో పాటు ఆ సినిమాలో నటించిన నటీనటులు సంతాపాన్ని తెలియజేశారు. సోషల్ మీడియాలో నెటిజన్లు మొగిలయ్యకు నివాళులు అర్పిస్తూ కామెంట్స్ చేస్తున్నారు. గత కొంతకాలం నుంచి మొగిలయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన రెండు కిడ్నీలు సరిగ్గా పని చేయకపోవడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో ఉంచి మొగులయ్యకు చికిత్స అందిస్తున్నారు. అయితే వారానికి రెండుసార్లు ఆయనకు డయాలసిస్ జరుగుతుండగా, ఇటీవలే గుండె సమస్యలు కూడా తలెత్తాయని మొగులయ్య కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే మొగిలయ్య తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఆయన కుటుంబ సభ్యులు స్థానిక ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స తీసుకుంటుండగా ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత విషమించడంతో, గురువారం తెల్లవారుజామున ఆసుపత్రిలోనే చికిత్స తీసుకుంటూ ఆయన తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. ఇక మొగిలయ్య బ్రతికుండగా ఆయన వైద్య ఖర్చులకు ‘బలగం’ సినిమా డైరెక్టర్ వేణు యెల్దండితో పాటు చిత్ర యూనిట్ ఆర్థిక సహాయాన్ని అందించింది. ‘బలగం’ టీం మాత్రమే కాదు మెగాస్టార్ చిరంజీవి, మరోవైపు ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయాన్ని అందించి, మొగిలయ్య కుటుంబాన్ని ఆపద సమయంలో ఆదుకున్నారు. అయితే ఇంత చేసినప్పటికీ మొగిలయ్య తాజాగా అనారోగ్యంతో కన్నుమూయడం వారి కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచెత్తింది.

# ఈ రేస్ వ్యవహారంపై శాసనసభలో చర్చ పెట్టాలి

**ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిరూపించుకోవాలి**

**ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే చర్చ జరపండి**

**చర్చ జరిగితే అన్ని విషయాలు క్షుణ్ణంగా వివరిస్తా**

**రాష్ట్ర ఇమేజ్ కోసం ప్రయత్నిస్తే అక్రమ కేసులు**

**ప్రభుత్వంపై హరీష్ రావు ఆగ్రహం**



**హైదరాబాద్,డిసెంబర్ 19:** ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ తనపై కేసు నమోదు చేయడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ వ్యవహారంపై శాసనసభలో చర్చ పెట్టాలని అన్నారు. సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. ‘నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ధైర్యం, ప్రజలకు వాస్తవాలు తెలియాలని ఉంటే ఫార్ములా ఈ రేస్ వ్యవహారంపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి. ఫార్ములా ఈ రేస్‌లో కుంభకోణం జరిగిందని అంటున్నారు. చర్చ జరిగితే అన్ని విషయాలు క్షుణ్ణంగా వివరిస్తా.’ అని కేటీఆర్ స్పష్టం చేశారు. మరోవైపు, మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని శాసనసభలో ప్రస్తావిస్తూ.. ‘మేము ఏదైనా ప్రశ్నిస్తే మమ్మల్ని దబాయించి విచారణ పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోంది. ఇదే కదా మీరు చేసేది. రాష్ట్ర ఇమేజ్ కోసం ప్రయత్నిస్తే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టారు.’ అని మండిపడ్డారు. అటు, ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సైతం స్పందించారు. రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బనాయిస్తోన్న అక్రమ కేసుల డ్రామాను తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. కేటీఆర్‌పై అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం రాజకీయ అమాయకత్వమే తప్ప మరొకటి కాదని కవిత పేర్కొన్నారు.

# వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

**ఆర్థికస్థితిపై చర్చ పట్ల విపక్షాల అసహనం**

**సమాచారం లేకుండా చర్చ పెట్టారని ఆక్షేపణ**

**విపక్షాల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్,డిసెంబర్19:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. సభ కార్యకలాపాలపై సభ్యులకు సరిగ్గా సమాచారం ఇవ్వట్లేదని విపక్షాలు అసహనం వ్యక్తం చేశాయి. శాసనసభ నడుపుతున్న తీరుపై విపక్షాలు ఆక్షేపించాయి. సమాచారం లేకుండా ఆర్థిక పరిస్థితిపై చర్చ పెట్టారని విమర్శించాయి. శాసనసభ నిబంధనల ప్రకారం సభ నిర్వహించాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్.. స్పీకర్ దృష్టికి తెచ్చారు. శాసనసభ నడిపే తీరు ఇది కాదని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సభ్యులకు సమాచారం లేకుండా ఎలా మాట్లాడతారని భాజపా పక్షనేత మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో విపక్ష, అధికార సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి.. సభలో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యుల విమర్శలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. సభ నిర్వహణలో కొంత సమాచార లోపం జరిగింది... దీనికే స్పీకర్ సారీ చెబుతారా? అని మండిపడ్డారు. స్పీకర్ కార్యాలయం తీసుకునే నిర్ణయాలకు అన్ని పార్టీలు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపాటి సమాచార లోపానికి క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ‘హరీశ్‌రావు, అక్బరుద్దీన్.. ఇద్దరూ సీనియర్ సభ్యులు. సమాచార లోపం జరిగిందని మేమే చెబుతున్నాం. అయినా క్షమాపణ చెప్పాలంటున్నారు. వారు ఏదైనా చెప్పాలనుకుంటే రిక్వెస్ట్ చేయాలి. అంతేకానీ హుకుం జారీ చేయొద్దు. తప్పు చేస్తే తప్పకుండా క్షమాపణ చెబుతాం. ఎంతో ముఖ్యమైన అంశంపై సభలో చర్చ కొనసాగుతుండగా.. చర్చను పక్కదారి పట్టించేందుకే ఇదంతా చేస్తున్నారు. సభ సజావుగా జరగాలని భారాస నేతలు భావించడం లేదు. ప్రభుత్వ పరంగా ఏదైనా పొరపాటు జరిగితే శాసనసభ వ్యవహారాల మంత్రిగా నేను బాధ్యత తీసుకుంటా.. జవాబుదారీగా ఉంటా. అంతేకానీ స్పీకర్ క్షమాపణ చెప్పాలంటే.. ఎలా సాధ్యం అవుతుందని శ్రీధర్‌బాబు అన్నారు.

# ఎస్సీ, ఏబిసిడి వర్గీకరణ కై జస్టిస్ శమీమ్ అక్తార్ వినతి పత్రం

## దళిత రత్న కోండ్ర ఎల్లయ్య.



**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 19:**
రాష్ట్రంలో త్వరగా ఎస్సీ, ఏ బి సి డి ల వర్గీకరణ జరుగాలని జస్టిస్ శమీమ్ అక్తార్ కు హన్మకొండ కలెక్టర్ ఆఫీస్ లో వినతి పత్రం ఇచ్చినట్లు దళిత రత్న కొండ్ర ఎల్లయ్య ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ జరిగే వరకు రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు చేపట్ట రాదని అన్నారు ఇప్పటికే వర్గీకరణ జరగకపోవడం వలన మాదిగ ఉపకులాలు విద్యా ఉద్యోగ రంగాలలో వెనుక పడ్డారని అన్నారు సుప్రీంకోర్టు తీర్మానాన్ని అనుసరించి సీఎం రేవంత్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకొని వర్గీకరణ జరిగే జరిగే విధంగా చెయ్యాలి అన్నారు తిన్నావా ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ఎస్సీలకు ఇచ్చిన భూములన్ని గత ప్రభుత్వం స్మశాన వాటిక డంపింగ్ యార్డులు నర్సరీల పేరుతో లాక్కున్నారని అన్నారు వెంటనే ఆ భూములను తిరిగి దళితులకు ఇప్పించాలని అన్నారు. ఇప్పించిన భూములను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని అన్నారు మన రాష్ట్రంలో దళితులు అధిక శాతం ఉన్నందువల్ల 19 శాతం రిజర్వేషన్ పెంచాలని దేశవ్యాప్తంగా అన్ని ప్రైవేటుపరం అవుతున్నందున విద్య ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ లు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని దేశంలో దళితులపై హత్యలు, అత్యాచారాలు కొనసాగించడాన్ని అరికట్టాలన్నారు ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ రాధా ఎంఆర్పిఎస్ మహిళా అధ్యక్షురాలు కుక్కల సుధారాణి ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్మారం వీలేందర్ గుళ్ళ సమ్మయ్య మిర్యాల ఎల్లయ్య కోన కన్నయ్య కవితకు పాల్గొన్నారు

# మినీ స్టేడియం మంజూరుకు కృషి

### లైబ్రరీని సెంట్రల్ లైబ్రరీగా మారుస్తా
### వేములవాడ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి






**తొలి సమయం కరీంనగర్/ వేములవాడ, డిసెంబర్, 19**
దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడలో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని కరీంనగర్ - ఆదిలాబాద్ -నిజామాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి,ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం వేములవాడ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.అంతకుముందు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి పట్టణంలోని తెలంగాణ తల్లికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని లైబ్రరీ ని బలోపేతం చేస్తూ సెంట్రల్ లైబ్రరీగా మార్చుతానని వెల్లడించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపకల్పనలో ముందుంటానని తెలిపారు. చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి ఉన్నట్లయితే యువత ప్రయోజకులవుతారని పేర్కొన్నారు.. ఉమ్మడి 4 జిల్లాల పరిధిలో గత మూడు నెలలుగా పర్యటిస్తున్నానని,ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో 80% ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయనే విషయం దృష్టికి వచ్చిందని, వాటి భర్తీకి కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రతి మండల కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు బాసటగా నిలుస్తానని పేర్కొన్నారు... ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలు రాకపోవచ్చు... నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు కల్పిస్తానని వెల్లడించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో అనేక ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్టు వెల్లడించారు... బీఈడీ, డిఈడ్ యువతీ, యువకులకు తన సొంత నిధులతో నిపుణులైన అధ్యాపకులచే టెట్ కోచింగ్ అందిస్తున్నట్టు వెల్లడించారు... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ఓటర్ నమోదు ప్రక్రియలో ముందున్నయువత.. ఓటింగ్ శాతం పెంచే విధంగా కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, పరుశురాం, జితేందర్ రెడ్డి, శ్యాంసుందర్ , వి సతీష్ కుమార్, బాలచందర్, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.



# మద్యం బెల్ట్ షాపులు తొలగించాలి

## -సేవాలాల్ మహిళా సేన డిమాండ్



**తొలి సమయం ఇల్లందు డిసెంబర్ 19:**
పాల్వంచ మండల కేంద్రంలో సేవాలాల్ మహిళా సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి మహిళా సేన రాష్ట్ర నాయకురాలు మాలోత్ ఘంసి బాయ్ మాట్లాడుతూ జిల్లాలో మద్యం అధిక ధరలకు అమ్ముతూ ప్రతి గిరిజన తండాలలో, గూడాలలో విపరీతంగా మద్యం బెల్టు షాపులు పుట్టగొడుగుల వెలిసేయని అన్నారు , ఏజెన్సీలో గిరిజనుల చట్టాలను విరుద్ధంగా మద్యం మరియు ప్రైవేటు ఫైనాన్స్ తో గిరిజనుల రక్తమును పిండి సొమ్ము చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు, ఇంత జరుగుతున్న ,ఎక్సైజ్ శాఖ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పరోక్షంగా ఎక్సేంజ్ శాఖ సహకరిస్తుందని మండిపడ్డారు, తక్షణమే ఎక్సైజ్ శాఖ వారు అక్రమ మద్యం అధిక ధరలు మరియు బెల్టు షాపులపై చర్యలు తీసుకోకపోతే త్వరలోనే మహిళా సేన ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కార్యచరణ ప్రకటిస్తామని ఈ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ యువ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ భరత్ నాయక్ పాల్వంచ మండల అధ్యక్షులు జరపల పరమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి యోగి నాయక్, మహిళా సేన జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతీ బాయి, పాల్వంచ మండల అధ్యక్షరాలు నందిని బాయి, మండల ప్రధాన కార్యదర్శి చంద్రకళబాయి, నిర్మల బాయి, బుజ్జి బాయి, రాంబాయి, శారద బాయి, తదితరులు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల మహిళా సేన నాయకురాలు పాల్గొన్నారు

### తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ పోరాటానికి
## సంఘీభావం తెలిపిన ఓబీసీ ఉద్యోగ సంఘం



**తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్**
జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం సెంటర్ లో సమగ్ర శిక్ష అభియాన్ నిరవదిక సమ్మె కు బీసీ ఉద్యోగుల సంఘం సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దొంతోజు ఓంకార్ మాట్లాడుతూ సర్వశిక్షా అభియాన్ లో చాలా కాలం నుండి పని చేస్తున్న ఉద్యోగులందరి రెగ్యులర్ చేయాలని ,డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాకార్యదర్శి గునిగంటి శ్రీను,జిల్లా బాధ్యులు వుల్లి విద్యాసాగర్, చంద్రశేఖర్, మహబూబాబాద్ మండల అధ్యక్షుడు వి.యం. డి. రఫిక్ పాల్గొన్నారు.

# పిఎఫ్,ఈఎస్ఐ ప్రతి కార్మికుని హక్కు

### అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికులకు సమస్యలు
### బిఎం ఎస్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణన్



**తొలి సమయం కరీంనగర్, డిసెంబర్, 19**
కార్మికుడికి కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ ప్రధాన హక్కు లాంటివని భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణన్ అన్నారు.కార్మిక సంపర్క్ అభియాన్ లో భాగంగా రాధాకృష్ణన్ రెండు రోజులుగా కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో అడ్డా కార్మికులు, స్ట్రీట్ వెండర్స్, హ్యాండ్లూమ్ వర్కర్స్, బేకరీ వర్కర్స్, షాపింగ్ మాల్స్ లో ఉద్యోగులు, పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ తోపాటు బీడి కార్మికుల సమస్యలను బిఎంఎస్ నేతలు అడిగి తెలుసుకున్నారు. పిఎఫ్ , ఈఎస్ఐ సమస్యలను కార్మికులు ఈ సందర్భంగా బి.ఎం.ఎస్ నేతల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్, పప్పుల సురేష్ లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలకు ప్రధాన కారణం యాజమాన్యాలకు అధికారులు ఇచ్చే అలసత్వం, వారి నిర్లక్ష్య ఫలితమే అన్నారు. స్ట్రీట్ వెండర్స్ కు అమ్మకాలు జరుపుకు నేందుకు వీలుగా అనువైన ప్రదేశాలు చూపించకుండా, ట్రాఫిక్ ఆంక్షల పేరుతో వారిని వేధింపులకు గురి చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నాయకులు రేణిగుంట శంకర్, నక్క అరుణ్, రమణయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



### పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్
## ఝాన్సీ రాజేందర్ రెడ్డి సుడిగాలి పర్యటన

తొలి సమయం తొర్రూరు డిసెంబర్19
పెద్ద వంగర ,చిట్యాల, చిన్న వంగర పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల వారి కుటుంబ సభ్యులు చనిపోవడంతో పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేసినారు పార్టీకి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటానని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేసినారు వీరి వెంటతొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ ప్రెసిడెంట్ హామ్యా నాయక్, మండల ప్రెసిడెంట్ ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రంగు మురళి, శ్యామ్, గోపాల్, వేణు, సుధాకర్, నరేందర్ రెడ్డి, శ్రీను, వివిధ గ్రామ అధ్యక్షులు, యూత్ నాయకులు, తదితరులు, ఉన్నారు.



# విన్నపాలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం..

**ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్**

**షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం హనుమకొండ బహిరంగ విచారణ**

**షెడ్యూల్డ్ కుల సంఘాల నుంచి 135 దరఖాస్తుల స్వీకరణ**



**తొలి సమయం వరంగల్ డిసెంబర్ 19:** ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో తమ దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు.హనుమకొండ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో గురువారం షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 135 వినతులు, అభ్యర్థనలు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు, ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్థనలు , వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. బహిరంగ విచారణ జరగకంటే ముందు హనుమకొండ ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఏకసభ్యకమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. పలు అంశాలను చర్చించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఘనంగా సన్మానించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాల్ పల్లి జిల్లాల నుంచి ఎస్సీ కుల సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు.



**హసన్పర్తి మండలం సుబ్బాయ పల్లి ఎస్సీ కాలనీ సందర్శన**

హసన్పర్తి మండలం సుబ్బాయపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీని ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వసతుల కల్పన, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీ వాసులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల డిఎస్సి డివో , ఎస్ డబ్ల్యూ ఓ లు, ఎస్సీ, ఎస్టి, విజిలెన్స్ కమిటీ మెంబర్ ఈవి శ్రీనివాస్ రావు, పలువురు జిల్లా అధికారులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ గర్వించదగ్గ మేధావి అంబేద్కర్

**- అమిత్ షా క్షమాపణలు చెప్పాలి**

**- అంబేద్కర్ పై అమిత్ షా వాఖ్యలు వెనక్కితీసుకోవాలి - మాదిగ జేఏసీ జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 19**

(భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్పై కేంద్ర హోంమంత్రి అమిత్షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని మాదిగ జేఏసీ జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు డిమాండ్ చేశారు. మాదిగ సంఘ జేఏసీ వనభోజన ఐక్య వేదిక కన్వీనర్ చదలవాడ సూరి అధ్యక్షతన జిల్లా కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాదిగ జేఏసీ జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు, బహుజన సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ వేల్పుల నర్సింహారావు మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్గా మారిందని, దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం బాధాకరమన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు ఆయనకు లేదని, అంబేద్కర్ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే ఈరోజు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్న అమిత్ షా, ఆ మహానుభావుడు అంబేద్కర్ పెట్టిన భిక్షాన్ని మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో దళితుల సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. లేని ఎడల విడతల వారిగా ధర్నా, నిరసన కార్యక్రమాలు, చలో ఢిల్లి కార్యక్రమం చేబడతామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో లాయర్ కే నాగేశ్వరావు, లాయర్ రమేష్, బిసి సంఘం జనరల్ సెక్రటరీ కురుమల్ల శంకర్, భూపతి శ్రీనివాస్, మాల మహానాడు నాయకులు బడుగు వీరాస్వామీ, నాగరాజు, సత్యనారాయణ, గుర్రం రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# పార్లమెంట్ ఆవరణలో అంబేద్కర్ ఇష్యూపై ఆందోళన

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ డిసెంబర్19:** అధికార ఎన్డీయే, ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు.లి పోటాపోటీగా జైభీమ్ నినాదాలు చేశారు. ఈ క్రమంలోనే పార్లమెంట్ ముందు బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎదురుపడ్డారు. అక్కడ జరిగిన స్వల్ప తోపులాటలో బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగీ, ముఖేష్ రాజ్ పుత్ కింద పడ్డారు. రాహుల్ గాంధీ ఓ ఎంపీని తోసేయడంతో అతను తనపై పడ్డారన్నారు.

ఈ క్రమంలోనే తాను కిందపడ్డానని తెలిపారు బీజేపీ ఎంపీ సారంగీ. ఆయన్ను హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు.బీజేపీ ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగీ కిందపడటంపై స్పందించారు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. పార్లమెంట్ లోకి వెళ్తుండగా బీజేపీ నేతలు అడ్డుకున్నారని తెలిపారు. తనను నెట్టివేసి బెదిరించారన్నారు. ఆ సమయంలో తోపులాట జరడంతోనే బీజేపీ ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగీ కింద పడ్డారన్నారు. దీనికి సంబంధించిన విజువల్స్ మీడియా కెమెరాల్లో ఉండొచ్చన్నారు రాహుల్. మల్లిఖార్జున ఖర్గేను కూడా బీజేపీ ఎంపీలు నెట్టివేశారన్నారు. పార్లమెంట్లోకి వెళ్లకుండా బీజేపీ నేతలు అడ్డుకున్నారని.. అందులోకి వెళ్లే హక్కు ఉందన్నారు రాహుల్.అంబేద్కర్ ఇష్యూపై పార్లమెంట్ ఆవరణలో ఇండియా, ఎన్డీయేల ఆందోళనలు చేపట్టాయి. మీరంటే మీరు అంబేద్కర్ ను అవమానించారని నిరసనలు తెలుపుతున్నారు. అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా.. కేంద్రహోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు. ఇక అసలు అంబేద్కర్ ను అవమానించిందే కాంగ్రెస్ పార్టీ అంటూ ఎదురుదాడికి దిగారు బీజేపీ ఎంపీలు. భారత రత్న ఇవ్వకుండా బాబాసాహెబ్ ను అవమానించారన్నారు.

# ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం : హరీశ్‌రావు

**హైదరాబాద్,డిసెంబర్ 19:** మెస్ ఛార్జీలు, రైతు బీమా, వ్యవసాయ యంత్ర పరికరాలకు డబ్బులు ఇవ్వలేదని నిరూపిస్తే తాను రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని భట్టి విక్రమార్కకు హరీశ్‌రావు సవాల్ విసిరారు. రాష్ట్ర రుణాలపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఛాలెంజ్ వేస్తున్నా.. భట్టి విక్రమార్క మాటల్లో నిజాయితీ ఎంత ఉందంటే.. నేతి బీరకాయలో నెయ్యి ఎంతనో భట్టి మాటల్లో నీతి అంత ఉంది. ఉట్టిఉట్టిగా మాట్లాడట్లేదు. రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మాట్‌లో ఇస్తాను. బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. నేను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు నేను సిద్ధం. ఒక వేళ ఇచ్చి ఉంటే భట్టి విక్రమార్క రాజీనామా లేఖను సీదా గవర్నర్ గారికి ఇస్తారా..? అని స్పీకర్ ద్వారా హరీశ్‌రావు సవాల్ విసిరారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరము రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేండ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేండ్లలో రూ. 7 లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేండ్లలోనే రూ. 7 లక్షల కోట్లు దాటిపోతోంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ. 2.93 లక్షల కోట్ల బడ్జెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ. 35 వేల కోట్ల నుంచి రూ. 1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడింది. కానీ కొన్ని పాత అప్పులను కూడా ఈ ప్రభుత్వం మా ఖాతాలో వేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని అప్పులను మేం చేసినట్లు చెబుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది రూ. 4.17 లక్షల కోట్ల అప్పు మాత్రమే. రూ. 4.17 లక్షల కోట్ల అప్పును రూ. 7 లక్షల కోట్ల అప్పు అని తప్పుడు ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏడాది కాలంలోనే రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేసింది. ఏడాదిలో రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేస్తే.. వచ్చే ఐదేండ్లలో ఎంత చేస్తారు..? భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ. 75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కలిసిన

# ముదిరాజ్ సంఘం నాయకులు



**తొలి సమయం తొర్రూరు డిసెంబర్19**

రాయపర్తి మండలంలోని ముదిరాజ్ మహాసభల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన ముద్రబోయిన వెంకన్న ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ముదిరాజ్ కులానికి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు సంఘం కుల సభ్యుల ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం మరియు అభివృద్ధి కోసం సాధ్యపడుతుందని ప్రోత్సహించారు ముదిరాజ్ కులం సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుతూ భవిష్యత్ తరాలు అందించే బాధ్యత మనందరి పైన ఉందని గుర్తు చేశారు వీరి వెంట రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కార్యదర్శులు మాజీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు

## ఒకటో వార్డు కౌన్సిలర్ భూసాని రామును

# పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు డిసెంబర్19**

తొర్రూరు మండల కేంద్రంలోని మొదటి వార్డుకు చెందిన కౌన్సిలర్ భూసాని రాము ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటికి రాగా వారిని పరామర్శించి మనోధైర్యాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వీరి వెంట ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదు

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ డిసెంబర్ 19:**



తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదు అయింది. ఫార్ములా-ఈ కార్ రేసులో జరిగిన అవకతవలపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారంటూ ఏసీబీ పేర్కొంది. నాలుగు నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొంది. కేటీఆర్‌తో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ , ప్రైవేట్ కంపెనీ సీఈవో బీఎల్ఎన్ రెడ్డి పైన కూడా కేసులు నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని పేర్కొన్నది. మరోవైపు.. ఫార్ములా-ఈ కార్ రేసు అంశంలో మాజీ మంత్రి కేటీఆర్ పాత్రపై విచారణ జరపాలని ఏసీబీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇటీవలే లేఖ రాసిన విషయం తెలిసిందే. అవినీతి నిరోధక చట్టం ప్రకారం గవర్నర్ అనుమతి లేఖను కూడా పంపించారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో రిజర్వ్ బ్యాంకు అనుమతి లేకుండా విదేశీ సంస్థకు ఏకపక్షంగా నిధుల బదిలీ జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో విచారణ చేసి.. ఆ వివరాల ఆధారంగా ఏసీబీ అధికారులు కేసు నమోదుచేశారు.

# అయ్యప్ప భక్తుల బస్సు ఢీకొని.. కొత్త జంట మృతి

**పాతానమిట్ట,డిసెంబర్ 19:** కొత్తగా పెళ్లి అయిన దంపతులు. కేరళలో జరిగిన కారు, బస్సు ప్రమాదంలో మృతిచెందారు. మురింజకల్‌లో ఆ ప్రమాదం జరిగింది. నవంబర్ 30వ తేదీన ఆ జంట పెళ్లి చేసుకున్నది. పెళ్లి అయిన 20 రోజుల్లోనే ఆ జంట ప్రాణాలు విడిచింది. వివరాల్లోకి వెళ్తే.. అను, నిఖిల్ .. రాష్ట్ర పునలూరు హైవేపై జరిగిన ప్రమాదంలో మృతిచెందారు. హానీమూన్ కోసం మలేషియాకు వెళ్లిన ఆ జంట .. తిరిగి ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఆ జంటకు చెందిన పేరెంట్స్ కూడా ఆ ప్రమాదంలో మృతిచెందారు. బీజూ అనే వ్యక్తి కారు నడుపుతుండగా ప్రమాదం జరిగింది. ఏపీ నుంచి వచ్చిన అయ్యప్ప యాత్రికుల బస్సు ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకున్నది. పూనకావు చర్చి సమీపంలో ఉన్న శ్మశానవాటికలో ఇవాళ ఆ నలుగుర్ని ఖననం చేశారు. ఆ కొత్త జంట నవంబర్ 30న పెళ్లి చేసుకోవడానికి ముందు 8 ఏళ్ల పాటు రిలేషన్‌లో ఉన్నది. మలేషియాలో హానీమూన్ ట్రిప్ పూర్తి చేసుకున్న ఆ జంట.. బంధువుల్ని కలిసేందుకు వెళ్లి ప్రమాదానికి గురయ్యారు.

# కేటీఆర్ పై కేసు పూర్తి రాజకీయ కక్ష సాధింపే

**కాంగ్రెస్ సర్కారు దుశ్చర్యలను భరించేది లేదని హెచ్చరిస్తున్నా**

**హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**తొలి సమయం హైదరాబాద్, డిసెంబర్ 19**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన కేసు పూర్తిగా అక్రమమని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఫార్ములా%-%ఈ కార్ రేసింగ్ అవకతవకల పేరుతో కేటీఆర్‌పై పెట్టిన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమని ఆయన ఆరోపించారు.కేటీఆర్‌ను కేసులతో వేధిస్తే బీఆర్ఎస్ శ్రేణుల స్ఫూర్తి దెబ్బతిందని భావిస్తే అది రేవంత్ రెడ్డి సర్కారు భ్రమ మాత్రమే. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న కేటీఆర్ లాంటి నేతలపై తప్పుడు ఆరోపణలు పెట్టడం కాంగ్రెస్ దుర్మార్గ పాలనకు ఉదాహరణ," అని పాడి కౌశిక్ రెడ్డి గారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలపై పోరాడుతున్నందుకే కేసులు కేటీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు రాష్ట్ర ఇమేజ్ పెంచేందుకు ఆయన చేస్తున్న కృషికి ప్రజల మద్దతు పెరుగుతుండటమే కాంగ్రెస్ ప్రభుత్వానికి భయాన్ని కలిగించిందని కౌశిక్ రెడ్డి అన్నారు. "రేవంత్ సర్కారు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా, రాజకీయ కక్ష సాధింపుతో వేధింపులకు పాల్పడుతోంది. తప్పుడు కేసులతో కేటీఆర్‌ను భయపెట్టే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ ఆగడాలను బహిర్గతం చేస్తోంది," అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను అడ్డుకుంటాం కేటీఆర్ పై పెట్టిన తప్పుడు కేసులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. "రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడు చర్యలకు దిగితే, బీఆర్ఎస్ శ్రేణులు ఎదుర్కొంటాయి. కేటీఆర్ లాంటి నేతలపై తప్పుడు కేసులు పెడితే ప్రజా సమస్యలపై పోరాటం ఇంకా ఉధృతంగా సాగుతుంది," అని స్పష్టం చేశారు.రైతుల నుండి యువత వరకుమద్దతు ఆయనకు ఉంటుందని కౌశిక్ రెడ్డి వెల్లడించారు. "రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటీఆర్ పై కేసు పెట్టడం దుర్మార్గం. నిజాలను వెలుగులోకి తీసుకొచ్చి, కాంగ్రెస్ కుట్రలను పటాపంచలు చేయడం బీఆర్ఎస్ నాయకుల కర్తవ్యం," అని అన్నారు.నిరంకుశ పాలనపై గట్టిగా పోరాటం కేటీఆర్ పై పెట్టిన తప్పుడు కేసు రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్యాన్ని కించపరిచే చర్య అని అభివర్ణించిన కౌశిక్ రెడ్డి, రేవంత్ సర్కారు విధానాలను ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.సమావేశం కోసం పిలుపు రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ ఆగడాలను గమనించి, దీనికి తీవ్రంగా ప్రతిఘటించాలి. కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసును తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.

# విన్నపాలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం

**ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ సమీం అక్తర్**

**షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం హనుమకొండ బహిరంగ విచారణ**

**షెడ్యూల్డ్ కుల సంఘాల నుంచి 135 దరఖాస్తుల స్వీకరణ**









**తొలి సమయం హన్మకొండ, డిసెంబర్ 19**
ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో తమ దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో గురువారం షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 135 వినతులు, అభ్యర్ధనలు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు, ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్థనలు , వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. బహిరంగ విచారణ జరగకంటే ముందు హనుమకొండ ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఏకసభ్యకమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. పలు అంశాలను చర్చించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఘనంగా సన్మానించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాల్ పల్లి జిల్లాల నుంచి ఎస్సీ కుల సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు. హసన్పర్తి మండలం సుబ్బాయపల్లి ఎస్సీ కాలనీ సందర్శన హసన్పర్తి మండలం సుబ్బాయపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీని ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వసతుల కల్పన, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల డిఎస్సి డివో , ఎస్ డబ్ల్యూ ఓ లు,ఎస్సీ, ఎస్టి, విజిలెన్స్ కమిటీ మెంబర్ ఈవి శ్రీనివాస్ రావు,పలువురు జిల్లా అధికారులు,వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

# అమిత్ షా దేశద్రోహి..

**నిండు పార్లమెంట్లో అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు క్షమాపణ చెప్పాలి**

**బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్**



**తొలి సమయం హైదరాబాద్, డిసెంబర్ 19**
నిండు పార్లమెంటులో కేంద్ర హోం శాఖ మంత్రి హోదాలో భారత రాజ్యాంగ నిర్మాత, భరతరత్న, ఈ దేశంలోని 95% పీడిత ప్రజలకు చైతన్య మూర్తిగా ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఉద్దేశించి కించపరిచే వ్యాఖ్యలు చేసిన వాక్యాలు వెంటనే వెనక్కి తీసుకోవాలని, నిండు పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ కు పేద ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు.ఈ దేశానికి అంబేద్కర్ గారు చేసిన సేవలు లేకుంటే ఈనాటి దేశం ఈ విధంగా ఉండేది కాదని ప్రతి పౌరుడు అభివృద్ధి దేశ అభివృద్ధిని కాంక్షించిన బాబాసాహెబ్ ప్రతి పౌరుడికి హక్కులను పొందపరచడం వారు చేసిన తప్పు, లేదా అంబేద్కర్ పీడిత వర్గాలకు చెందిన వాడు ఈ దేశంలోని అత్యున్నత విద్యావంతుడుగా ఎదగడం తప్పు, లేదా అంబేద్కర్ లాంటి మేధావి ఈ ప్రపంచంలో లేదని జ్ఞానానికి చిహ్నంగా అంబేద్కర్ గారిని చించడం తప్పు, ద ఇండియన్ రూపీ అండ్ ప్రాబ్లం అని పుస్తకాన్ని రాసి భారతదేశ ఆర్థిక స్థితిగతులను మార్చిన కృషి అంబేద్కర్ గారి తప్పు, రెవెన్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు అంబేద్కర్ గారి చేసిన కృషి వారు చేసిన తప్పు, ఏం తప్పు చేశాడని అంబేద్కర్ గారిని సాక్షాత్తు ఈనాటి హోం మంత్రిగా ఉన్న అమిత్ షా కించపరుస్తున్నాడో సమాధానం చెప్పాలని, అంబేద్కర్ గారిని కించరపరచడం వల్ల బిజెపి పార్టీ నైజం బయటపడిందని, మతం ముసుగులో రాజ్యాన్ని ఏలుతూ, మనువాదపు ఛాయల ప్రభుత్వాన్ని నడిపిస్తున్న అహంకార పాలకులు మోడీ ప్రభుత్వమేనని తప్పకుండా రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని సంజయ్ కుమార్ హెచ్చరించారు, అమిత్ షా వెంటనే తన అహంకారాన్ని తగ్గించుకొని అంబేద్కర్ ప్రతిమ కాళ్లకు నమస్కారం చేసి క్షమాపణ చెప్పాలని కోరారు, గతంలో అమిత్ షా కు నాయకుడైన మోడీ అంబేద్కర్ ప్రతిమ కాళ్లకు నమస్కారం చేసిన ఘటన మర్చిపోయారా అని అన్నారు.

పేద ప్రజల మనోభావాలతో దెబ్బతీసిన అమిత్ షా దేశద్రోహి అని, అమిత్ షా ను జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు.

## సీతారామాంజనేయుల్ని ఎందుకు అరెస్టు చేయలేదు

**సీఐడీని ప్రశ్నించిన ఏపీ హైకోర్టు**

**అమరావతి,డిసెంబర్ 19:** పీ హైకోర్టులో నటి జత్వానీ కేసులో నిందితులుగా ఉన్న ఐపీఎస్ అధికారుల ముందస్తు బెయిల్ పై విచారణ జరిగింది.ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిది. ఏ 2గా ఉన్న సీతారామాంజనజేయులు కనీసం ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా వేయలేదని ఆయనను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించింది. హీరోయిన్ జత్వానీని వేధించిన కేసులో.. కేసులు నమోదు కావడంతో ఇతర ఐపీఎస్‌లు, పోలీసులు ముందస్తు బెయిల్ కోసంకోర్టుకెళ్లారు. విచారణ పూర్తయ్యే వరకూ వారిని అరెస్టు చేయవద్దని కోర్టు చెప్పింది. తాజా విచారణ తర్వాత కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. సినీనటి కాదంబరి జత్వానీ ఫోర్జరీ డాక్యుమెంట్‌తో జత్వానీ తన భూమిని విక్రయించేందుకు ప్రయత్నించారని కుక్కల విద్యాసాగర్ ఈ ఏడాది ఫిబ్రవరి 2న ఫిర్యాదు చేశారు. అదే రోజు ఉదయం 6 గంటలకు పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై ఏపీ పోలీసులు తప్పుడు కేసు పెట్టి ముంబై నుంచి అరెస్టు చేసితీసుకు వచ్చారని నలభై ఐదు రోజుల పాటు వేదించారని ఆరోపించారు. ప్రభుత్వం మారిన తర్వాత దీనిపై పోలీసులు విచారణ జరిపారుకుక్కల విద్యాసాగర్ నుంచి ఫిర్యాదు అందక ముందే జత్వానీని కేసులో ఇరికించేందుకు పోలీసులు ఉన్నతాధికారులు ప్రణాళిక రచించారని ఆరోపణలు ఉన్నాయి. విజయవాడ డీసీపీగా పనిచేస్తూ విశాఖకు బదిలీ అయిన విశాల్ గున్నీని రిలీవ్ చేయకుండా జత్వానీ కేసును పర్యవేక్షించేందుకు ముంబైకి పంపించారని.. అక్కడి నుంచి వచ్చిన తర్వాతే రిలీవ్ చేస్తామని గున్నీకి అప్పటి విజయవాడ కమిషనర్ కాంతి రాణా చెప్పారని హైకోర్టులో అడ్వకేట్ జనరల్ వదొచ్చన్లరు. క్రమశిక్షణ సంఘం ముందు విశాల్ గున్నీ ఈ మేరకు వాంగ్మూలం ఇచ్చారన్నారు. కేసు నమోదయ్యే సమయానికి ముంబైకి వెళ్లేందుకు ఐపీఎస్ అధికారి విశాల్ గున్ని, ఇతర పోలీసు అధికారులు ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. జత్వానీని కేసులో ఇరికించేందుకు పిటిషనర్లు కుట్ర చేశారనేందుకు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయిని ఏజీ వాదించారు.

## ఫార్ములా-ఈ కార్ల రేసు వ్యవహారంలో ఎం జరిగింది?

**హైదరాబాద్,డిసెంబర్ 19:** హైదరాబాద్?లోని హుస్సేన్ సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కిలోమీటర్ల ట్రాక్?లో 2023 ఫిబ్రవరి 10,11 తేదీల్లో నిర్వహించిన మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీకి దేశ వ్యాప్తంగా అభిమానులు హాజరయ్యారు. అది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న మరో మారు నిర్వహించాలని భావించారు. అయితే 2023 డిసెంబర్?లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఒప్పందంలో పేర్కొన్న అంశాలను పాటించకపోవడంతో తాము హైదరాబాద్ రేస్ నుంచి తప్పుకొంటున్నట్లు అదే నెలలో ఫార్ములా-ఈ ఆపరేషన్స్ ప్రకటించింది. దాంతో సెషన్ రద్దు అయ్యింది.ఈ పోటీల నిర్వహణలో ఉల్లంఘనలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. బోర్డు, ఆర్థికశాఖ నుంచి ముందస్తు అనుమతి లేకుండా రూ. 55 కోట్లను విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ చెల్లింపులు చేయడం ప్రధాన అభియోగం. దీనిపై వివరణ ఇవ్వాలని గతంలో పురపాలకశాఖ బాధ్యతలు నిర్వహించిన సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్?కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మెమో సైతం జారీ చేశారు. సీఎస్ మెమోకు సమాధానం ఇచ్చిన అర్వింద్ కుమార్ ప్రక్రియ త్వరగా జరగాలన్న ఉద్దేశంతోనే చెల్లింపులు చేశామని పురపాలక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోనే జరిగిందని వివరణ ఇచ్చారు. ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ), ఏస్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్, పురపాలకశాఖ మధ్య 2022 అక్టోబర్ 25న త్రైపాక్షిక ఒప్పందం కింద లాంగ్-ఫాం ఎల్ఎఫ్ఏ జరిగిందని ఆయన తెలిపారు. 9,10,11,12 సీజన్ల కార్ రేసులు నిర్వహించేలా ఈ ఒప్పందం కుదరిందని తెలిపారు. తొమ్మిదో సీజన్ కార్ రేస్?ను 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో హైదరాబాద్?లోని నెక్లెస్ రోడ్?లో నిర్వహించారని అప్పటి పురపాలకశాఖ మంత్రి ఆమోదంతోనే ఒప్పందం కుదిరిందని, శాఖాధిపతిగా తాను ఎంఓయూ చేశానని అర్వింద్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి సీజన్?లో పెట్టుబడి పెడతానన్న ప్రమోటర్ తొలి సీజన్?లో తనకు నష్టం వచ్చిందంటూ లేఖలు రాసినట్లు పురపాలకశాఖ పేర్కొంది. పదో సీజన్?కు వచ్చే సరికి ప్రమోటర్?గా ఉండేందుకు ఏస్ నెక్స్ట్?జెన్ ప్రైవేట్ లిమిటెడ్ ముందుకు రాలేదు. ఒప్పందాన్ని రద్దు చేసుకోలేదు. హైదరాబాద్?లో రేసు నిర్వహించేందుకు ఎఫ్ఈఓ ఆసక్తి చూపిందని, తగిన సమయం లేదనందువల్ల ప్రత్యామ్నాయ ప్రమోటర్?ను ఖరారు చేయడంలో జాప్యం జరుగుతున్నందున పదో సీజన్ నిర్వహణపై ముందుకెళ్లాలని పురపాలక శాఖ మంత్రి సూచించారని వివరించారు. నిధుల చెల్లింపునకు సంబంధించి సెప్టెంబర్ 25న ఎఫ్ఈఓ నుంచి వచ్చిన మెయిల్ ఆధారంగా 2023 సెప్టెంబర్ 27న మంత్రికి ఫైల్?ను సర్క్యులేట్ చేసి హెచ్ఎండీఏను ప్రమోటర్?గా, హోస్ట్ సిటీగా చేర్చామన్న ఆయన తర్వాత ప్రమోటర్?తో ఎఫ్ఈఓ ఒప్పందాన్ని రద్దు చేసుకొందని పేర్కొన్నారు. దీంతో త్రైపాక్షిక ఒప్పందం కాస్తా ఎఫ్ఈఓ, హెచ్ఎండీఏల మధ్య ద్వైపాక్షిక ఒప్పందంగా మారినట్లైంది. ఎఫ్ఈఓకు అక్టోబర్ ఐదో తేదీన 23 కోట్లు, 11న మరో రూ. 23 కోట్లు కలిపి మొత్తం రూ. 46 కోట్లను హెచ్ఎండీఏ నుంచి చెల్లించారు. పన్నుల కింద మరో రూ. 9 కోట్లు కూడా హెచ్ఎండీఏ చెల్లించింది. రేసులో హెచ్ఎండీఏ ప్రమోటర్?గా చేరినా అందుకు బోర్డు ఆమోదం తీసుకోలేదని ప్రభుత్వం గుర్తించింది. ఎఫ్ఈఓ, హెచ్ఎండీఏ మధ్య ద్వైపాక్షిక ఒప్పందం 2023 అక్టోబర్ 30న కుదిరింది. దాని కంటే ముందే హెచ్ఎండీఏ డబ్బులు చెల్లించింది. అక్టోబర్ 11న రెండో దఫాగా రూ. 23 కోట్లు చెల్లించడానికి ముందే ఎన్నికల షెడ్యూల్ వెలువడిందని, అయిప్పటికీ ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకోలేదని ప్రభుత్వం గుర్తించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు రూ. 43 కోట్లను పౌండ్లుగా మార్చి ఎఫ్ఈఓకు చెల్లించిందని, ఇలా చెల్లించాలంటే రిజర్వ్ బ్యాంకు అనుమతి అవసరమని, అనుమతి తీసుకోపోవడం ఉల్లంఘనల కిందకు వస్తుందని ఏసీబీకి ఇచ్చిన ఫిర్యాదులో పురపాలకశాఖ పేర్కొంది. ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో ఒప్పందం కుదరడానికి ముందే నిధులు చెల్లించడం, నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడంపై ప్రభుత్వం విచారణ చేపట్టింది. ఈ అంశంపై విచారణ చేపట్టాలని అవినీతి నిరోధక శాఖకు అక్టోబర్ నెల చివరి వారంలో పురపాలకశాఖ లేఖ రాసింది. అటు హైదరాబాద్ నగరం, తెలంగాణ ప్రతిష్ట పెంచేందుకు ఫార్ములా-ఈ రేసును తీసుకొచ్చేందుకు ఎంతగానో కృషి చేశామన్న అప్పటి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ తదుపరి సెషన్ నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు ఉండరాదన్న ఉద్దేశంతోనే తాము నిధుల చెల్లింపుపై నిర్ణయం తీసుకున్నామని మీడియాకు తెలిపారు. పురపాలక శాఖ మంత్రిగా, హెచ్ఎండీఏ వైస్ ఛైర్మన్?గా తాను అప్పటి హెచ్ఎండీఏ కమిషనర్?గా ఉన్న అర్వింద్ కుమార్?కు ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు. హెచ్ఎండీఏకు ఛైర్మన్?గా ఉన్న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనుమతి కూడా ఉందని తెలిపారు. ఇందులో ఎలాంటి తప్పు లేదని త్రైపాక్షిక ఒప్పందంలోని సంస్థ తప్పుకోవడంతో రేసు నిర్వహణ కోసం నిర్ణయం తీసుకున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. ఎలాంటి ఉల్లంఘనలు చోటు చేసుకోలేదని, ఎక్కడా దుర్వినియోగం జరగలేదని ఆయన వివరించారు.విచారణ కోరుతూ ఏసీబీకి లేఖ వచ్చినప్పటికీ బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి విచారణ జరపాలంటే వారి స్థాయిని బట్టి ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి ఉంది. దీంతో అప్పటి పురపాలకశాఖ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కేటీఆర్?పై ఎఫ్ఐఆర్ నమోదుకు అనుమతి కోసం గవర్నర్?కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. అప్పటి పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్?పై కేసు నమోదుకు ప్రభుత్వం ఇప్పటికే అంగీకారం తెలిపింది. ఈ మేరకు ఏసీబీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లేఖ రాశారు. అప్పటి చీఫ్ ఇంజనీర్?పై కేసు నమోదు చేసి, విచారణ జరిపేందుకు కూడా పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి అంగీకారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ లేఖపై మొదట న్యాయ సలహా కోరిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తాజాగా కేటీఆర్?పై విచారణకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం సీఎస్? విచారణ జరపాలని ఏసీబీకి లేఖ రాయడంతో అధికారులు ఇవాళ కేసు నమోదు చేశారు.

**రాజ్యసభ ఛైర్మన్‌పై అభిశంసన**

## నోటీసు తిరస్కరణ

**పక్షపాతంగా వ్యవహరించారని అవిశ్వాస తీర్మానం**

న్యూఢిల్లీ, డిసెంబర్ 19: రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ అభిశంసనకు ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసును సభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ తిరస్కరించారు. ధన్‌ఖడ్‌ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని నిరాధార ఆరోపణలతో, ప్రచారం కోసమే నోటీసు ఇచ్చినట్లు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ తన నిర్ణయాన్ని రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు, సభకు తెలియజేశారు. ఈ నోటీసులకు వాస్తవ ప్రాతిపదికన లేదని, చట్టబద్ధమైన ఆందోళన కంటే ప్రచారం పొందడమే లక్ష్యంగా ఉందని డిప్యూటీ ఛైర్మన్ పేర్కొన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్యంలో అత్యున్నత రాజ్యాంగ హోదా అయిన ఉపరాష్ట్రపతిని అప్రతిష్టపాలు చేసే చర్యలుగా అభివర్ణించారు. తనపై నోటీసులు రావడం వల్ల అభిశంసన తీర్మానంపై నిర్ణయం తీసుకోకుండా ధన్‌ఖడ్ తప్పుకున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ ఛైర్మన్ నిర్ణయం తీసుకున్నారు. డిసెంబర్ 10న వివిధ అంశాలపై అధికార, ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలతో పార్లమెంటు ఉభయసభలు వాయిదాపడ్డాయి. ఆ తర్వాత విపక్ష పార్టీల ఎంపీలు రాజ్యసభ ఛైర్‌పర్సన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానానికి నోటీసు అందజేశాయి. సభలో ఆయన ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. మొత్తం 60 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆర్?జేడీ, సీపీఐ, సీపీఎమ్?, జేఎమ్?ఎమ్?కు చెందిన దాదాపు 60 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. అయితే, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్?పర్సన్ సోనియా గాంధీ, ఇతర పార్టీల ఫ్లోర్? లీడర్లు తీర్మానంపై సంతకాలు చేయలేదు. రాజ్యాంగ పదవుల్లో ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు తీర్మానంపై సంతకం చేయలేదని ఆ పార్టీ వెల్లడించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(బీ) ప్రకారం కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ (రాజ్యసభ) తీర్మానం ద్వారా ఉపరాష్ట్రపతిని ఆయన / ఆమెను పదవి నుంచి తొలగించవచ్చు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101